RNI No: APTEL -2023/89112    www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260


ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 02    సంచిక - 43    పేజీలు - 04  వెల - 04/-    శనివారం 16 నవంబర్ 2024

# వారిదంతా ఆర్థిక ఉగ్రవాదం..

గత ప్రభుత్వం అన్ని వ్యవస్థలను నాశనం చేసింది. అయిదేళ్లలో వినూత్న రీతిలో దోపిడీ చేశారు. అస్తవ్యస్థ ఆర్థిక నిర్వాహణలో రాష్ట్ర పరిస్థితి వెనక్కి పోయింది. ఏపీని ఆయన నిండా ముంచాడు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టటమే మా పని అని సీఎం చంద్రబాబు అన్నారు

- ఆయన నిండా ముంచాడు:చంద్రబాబు
- అవినీతి అక్రమాలతో రాష్ట్రాన్ని దెబ్బతీశారు
- పెట్టుబడిదారుల్ని తరిమేశారు
- సంపద సృష్టించే ప్రాజెక్టుల్ని అడ్డుకున్నారు
- ఇప్పుడిప్పుడే అన్నింటినీ గాడిలో పెడుతున్నాం
- మహిళలను కించపరిస్తే ఇక మీదట సహించం
- గత పాలనలో అనుకున్న ఎక్కువే విధ్వంసం
- అచ్చిరాని పాలనలో 30 సంవత్సరాలు వెనక్కుపోయాం
- రూ. 30 వేల కోట్లు ఇసుక దోపిడీ చేశారు
- అసెంబ్లీ బడ్జెట్ భేటీలో సీఎం చంద్రబాబు



అమరావతి, నవంబర్ 15 ఆంధ్ర ప్రగతి: ఏపీ అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ప్రజలు మహా ఉద్యమంలా మునుపెన్నడూ చూడాని చైతన్యంతో ఓట్లు వేశారన్నారు. 13.5శాతం గ్రోత్ గతంలో సాధించామని తెలిపారు. “2019లో ఒక్కఛాన్స్ అనేమాట చెప్పి అధికారంలోకి వచ్చారు.. నాకు నాలుగు అయిదు నెలలు పట్టింది. జరిగింది చూస్తే అనుకున్న దానికన్నా ఎక్కవ విధ్వంసం జరిగింది” అని తెలిపారు. జీవోలు పెట్టలేదని, సీఏజీకి కూడా లెక్కలు ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో విభజన కన్నా ఈ అయిదు సంవత్సరాలు ఎక్కవ విధ్వంసం జరిగిందన్నారు. రాష్ట్రం 30 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయిందని చెప్పారు. **మిగతాది 2లో...**

## వైసీపీ రాష్ట్ర సమన్వయకర్తగా సజ్జల...



- పార్టీ నిర్మాణంపై దృష్టి సారించిన జగన్
- పార్టీ రాష్ట్ర కార్యదర్శులుగా కిల్లి వెంకట సత్యనారాయణ, బొడ్డేడ ప్రసాద్
- ఒంగోలు ఇన్చార్జిగా చుండూరు రవి నియామకం
- ఈ మేరకు జగన్ ఆదేశాలతో వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన

అమరావతి, నవంబర్ 15 ఆంధ్ర ప్రగతి: ఇటీవల ఎన్నికల్లో ఓటమి అనంతరం, వైసీపీ అధినేత జగన్ పార్టీ నిర్మాణంలో మార్పులు చేర్పులు చేస్తున్నారు. తాజాగా, వైసీపీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ గా సజ్జల రామకృష్ణారెడ్డిని నియమించారు. ఈ మేరకు జగన్ ఆదేశాలతో పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది. సజ్జల గత ప్రభుత్వంలో ప్రభుత్వ సలహాదారుగా వ్యవహరించడం తెలిసిందే. దాదాపు జగన్ తర్వాత పవర్ హౌస్ సజ్జల అనేంతగా ఆయన హవా నడిచింది. ఇక, వైసీపీ రాష్ట్ర కార్యదర్శులను కూడా నేడు నియమించారు. జగన్ ఆదేశాలతో వైసీపీ రాష్ట్ర కార్యదర్శులుగా కిల్లి వెంకట గోపాల సత్యనారాయణ, బొడ్డేడ ప్రసాద్ లను నియమించారు. కిల్లి వెంకట గోపాల సత్యనారాయణ శ్రీకాకుళం జిల్లాకు చెందిన నేత కాగా, బొడ్డేడ ప్రసాద్ అనకాపల్లి జిల్లాకు చెందినవారు. ముఖ్యంగా, ఇటీవల ఒంగోలు నియోజకవర్గ సీనియర్ నేత బాలినేని శ్రీనివాసరెడ్డి వైసీపీకి రాజీనామా చేసి జనసేనలో చేరిన నేపథ్యంలో... ఒంగోలు నియోజకవర్గానికి కూడా ఇన్చార్జిని నియమించారు. ఒంగోలు నియోజకవర్గ సమన్వయకర్తగా చుండూరు రవిని నియమిస్తూ జగన్ ఆదేశాలు ఇచ్చారు.

# క్రిమినల్స్ రాజ్యాంగాన్ని పాటించరు

- నేరస్తులు అధికారంలో వస్తే ఏం జరుగుతుందో చూశాం
- 2019లో దురదుష్టవశాత్తూ అదే జరిగింది
- డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్




అమరావతి, నవంబర్ 15 ఆంధ్ర ప్రగతి: నేరస్తులు అధికారంలోకి వస్తే ఏలా పాలన ఉంటుందో గత పాలనలో చూశామని ఏపీ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ అన్నారు. దురదృష్టవశాత్తు 2019లో నేరస్తులు అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాల్లో రఘురామకృష్ణరాజు డిప్యూటీ స్పీకర్‌గా ఏకగ్రీవ ఎన్నిక సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం రాజకీయాలను నేరమయం చేసిందని విమర్శించారు.

**మిగతాది 2లో...**

## బస్సులో వృద్ధులకు రాయితీ..



అమరావతి, నవంబర్ 15 ఆంధ్ర ప్రగతి: ఏపీఎస్ ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే సీనియర్ సిటిజన్లకు రాయితీ ప్రయాణ టిక్కెట్లు జారీ చేయనున్నారు. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను ఆర్టీసీ అధికారులు విడుదల చేశారు. 60 ఏళ్లు పైబడిన ప్రతి సీనియర్ సిటిజన్‌కు ప్రాంతాలు, రాష్ట్రాలతో సంబంధం లేకుండా దేశంలోని ఏ రాష్ట్రానికి చెందినవారైనా%% ప్రయాణ ఛార్జీలపై 25 శాతం రాయితీని ఇవ్వాలని ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. టికెట్లు జారీ చేసే సమయంలో వయసు నిర్ధరణ కోసం సీనియర్ సిటిజన్లు తమ ఆధార్ కార్డు లేదా సీనియర్ సిటిజన్ ఐడీ కార్డు, పాన్ కార్డు, ఓటర్ ఐడీ, పాస్ పోర్ట్, రేషన్ కార్డుల్లో ఏదో ఒకటి చూపించి రాయితీ పొందవచ్చని తెలిపింది. ఈ మేరకు అన్ని జిల్లాల డీపీటీవో, ఈడీలకు ఆర్టీసీ ఆపరేషన్స్ ఈడీ అప్పలరాజు శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు.



## సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలను మభ్యపెట్టిన కూటమి ప్రభుత్వం

ఇచ్చిన హామీలు తప్పకుండా అమలు చేయాల్సిందే

సోషల్ మీడియాలో ఖచ్చితంగా నిలదీస్తారు?

: మాజీ మంత్రి రోజా

2లో

## రహదారుల అభివృద్ధికి రూ. 810 కోట్లు కేటాయించాం

సర్పంచ్‌లు ఉన్న గ్రామాలకు రూ. 1450 నిధులు ఇచ్చాం

జగన్ ఢిల్లీకి వ్యక్తిగత ప్రయోజనాల కోసమే వెళ్లాడు

మంత్రి పయ్యావుల కేశవ్



2లో

## అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవడమే లక్ష్యం

- మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఐఐటీ మద్రాస్ తో ఏపీ ప్రభుత్వం కీలక ఒప్పందాలు
- అభివృద్ధి దిశగా మరో కీలక ముందడుగు
- ఐఐటీ మద్రాస్ తో 8 విభాగాల్లో ఏపీ ప్రభుత్వం ఒప్పందం



2లో




ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు

## నారాయణ గ్రూప్ సహకారం

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఉత్తీర్ణత శాతం పెంపుకు మంత్రి నారాయణ సూచనలు

కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌లో ర్యాంకులు సాధించేలా అవసరమైన సహకారం అందిస్తామన్న నారాయణ

2లో

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# వారిదంతా ఆర్థిక ఉగ్రవాదం ..

(మొదటి పేజి తరువాయి)

అసమర్ధ పాలన, అభివృద్ధి నిరోధక నిర్ణయాలు, ప్రజాసంపద దోపిడీ, పన్నుల బాదుడు, స్కాములు కోసమే స్కీములు తెచ్చారని విమర్శించారు. అమరావతి నిర్మాణం ఆపారని.. బ్రాండ్‌ను దెబ్బతీశారన్నారు. పోలవరాన్ని పూర్తిచేసి నదులు అనుసంధానం చేయాలి అంటే పట్టించుకోలేదన్నారు. ఏజెన్సీని మార్చి, ఆఫీసర్లను మార్చి రెండు సంవత్సరాలు పట్టించుకోలేదని.. దీంతో డయాఫ్రాం వాల్ కొట్టుకుపోయిందన్నారు. ప్రభుత్వ టెర్రరిజంతో ఉపాధి అవకాశాలు పోయాయన్నారు. విద్యుత్ రంగంలో లక్ష 29వేల కోట్ల రూపాయలు నష్టం వచ్చిందని వెల్లడించారు. 9వేల కోట్లు కరెంటు వాడుకోకుండా వారికి బకాయిలు కట్టారన్నారు. 7. 25 పైసలు పెట్టి ఓపెన్ మార్కెట్‌లో కరెంట్ కొన్నారన్నారు. ఒక వ్యక్తి తప్పుడు విధానాలు ఎలా వెంటాడుతాయో దీనికి ఉదాహరణ అని అన్నారు. ఇసుకపైనా వ్యాపారం చేశారని.. దోపిడీ చేశారని ఆరోపించారు. రూ.30 వేల కోట్లు ఇసుకలో దోపిడీ చేశారన్నారు. మద్యంలో ఇలా కూడా చేయొచ్చు అని మొదటి సారి చూశానన్నారు. వీళ్లదే మ్యానుఫ్యాక్చరింగ్, వీరే రవాణా, వీరే అమ్మారన్నారు. మద్యం షాపుల్లో ఆన్‌లైన్ లేదని.. సాయంత్రానికి ఆదాయం తాడేపల్లి ప్యాలెస్‌కు రావాలన్నారు. మొన్నటి వరకూ సైకో బ్రాండ్ దొరికిందని... ఇప్పుడు అన్ని దొరుకుతున్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం 57 శాతం ఓట్లతో ఎన్నికల్లో విజయం సాధించామన్నారు. 1994 ఆర్థిక మంత్రిగా తాను చేసిన బడ్జెట్ ప్రసంగంలోని ప్రకటన 30 ఏళ్ల తర్వాత పరిస్థితులకు తగినట్టుగా నిజమైందన్నారు. ఇప్పుడు తెలంగాణా అగ్రస్థానంలో ఉందంటే దానికి కారణం టీడీపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలని తెలిపారు. 2014లో రాష్ట్ర విభజన ఏపీకి తీవ్ర కష్టనష్టాలను మిగుల్చిందని.. కరెంటు ఛార్జీలు పెంచకుండా కొరత నుంచి మిగులు విద్యుత్ సాధించగలిగామన్నారు. రాజధాని కూడా లేకుండా ఉన్న రాష్ట్రానికి అమరావతి నిర్మాణం కోసం ప్రణాళికలు చేశామన్నారు. జీవోలు కూడా ఆన్‌లైన్‌లో లేకుండా గుట్టుగా పాలన చేశారని మండిపడ్డారు. రాజకీయాల్లోకి వచ్చి 45 ఏళ్లు అయినా మాకు ఓ టీవీ,పత్రిక లేవని.. అవినీతి అక్రమాల కోసమే రాజకీయాల్లోకి వచ్చిన వారు.. వస్తూనే టీవీ, పత్రిక పెట్టుకుని పార్టీ పెట్టుకున్నారని విమర్శించారు. రైతు బజార్లు, తహసిల్దారు కార్యాలయాలను, హెల్త్ సెంటర్లను తాకట్టు పెట్టేశారన్నారు. మద్యంపై వచ్చే ఆదాయాన్ని తాకట్టు పెట్టి 25 వేల కోట్ల అప్పులు తెచ్చారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు కూడా వేయకుండా కేంద్ర పథకాలను నిర్వీర్యం చేశారని వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు రూ.4500 కోట్లతో 30 వేల పనులు సంక్రాంతికే పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెబుతున్నారన్నారు. జల్ జీవన్ మిషన్‌ను పూర్తిగా వినియోగించుకోకుండా నిలిపేశారని తెలిపారు. ఆ ప్రాజెక్టు ఉంటే ఇంటింటికీ కుళాయి వచ్చి సురక్షితమైన తాగునీరు అందరికీ అందేదన్నారు. ఉత్తర ప్రదేశ్ 1 లక్ష కోట్ల రూపాయలతో జల్ జీవన్ మిషన్‌తో తాగునీరు ఇస్తోందన్నారు. ప్రయోగాలతో విద్యా వ్యవస్థను సర్వనాశనం చేశారని మండిపడ్డారు. ఇంగ్లీష్ మీడియం గురించి చెప్పి అందరినీ ఇబ్బంది పెట్టారని.. ఆయనే తొలిసారిగా ఇంగ్లీష్ మీడియంను ప్రవేశపెట్టలేదన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పు రూ. 9,74,556 కోట్లుగా ఇప్పటికి తేలిందన్నారు. ఇప్పుడు తలసరి అప్పు 1.44 లక్షలుగా ఉందన్నారు. " మా ప్రభుత్వం ఏదీ దాచటం లేదు అందుకే అన్ని జీవోలనూ బహిర్గతం చేస్తున్నాం. గత ప్రభుత్వంలో దాచిపెట్టిన చీకటి జీవోలను కూడా ఆన్ లైన్‌లో పెడుతున్నాం. ఇసుక మేం ఉచితంగా ఇస్తే వైసీపీ టన్నుకు 475 రూపాయలు వసూలు చేసింది. వైసీపీ హయాంలో వ్యక్తిగత ఆదాయం పెరిగి రాష్ట్ర ఆదాయం కూడా తగ్గింది. వ్యవసాయంలో వృద్ధి టీడీపీ హయాంలో 16 శాతానికి పైగా ఉంటే వైసీపీ వచ్చాక 10 శాతానికి తగ్గింది. ఇలా అన్ని వ్యవస్థలూ కలిపి వృద్ధి రేటు 10.6 శాతానికి పడిపోయింది. ఐదేళ్ల కాలంలో 6.94 లక్షల కోట్ల మేర రాష్ట్ర ఆదాయం తగ్గిపోయింది. తలసరి ఆదాయంలో తెలంగాణాతో పోలిస్తే 1.14 లక్షల మేర తక్కువ ఉంది. అమరరాజా బ్యాటరీస్ లాంటి కంపెనీ ఏపీ నుంచి వెళ్లిపోయి హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టారు. ఏపీ అంటే అపనమ్మకం ఏర్పడి పరిశ్రమలు ఎవరూ రాలేదు. 25 వేల కేసుల్లో ఆర్థిక శాఖ కార్యదర్శి ఇలా ప్రభుత్వ కార్యదర్శులు హైకోర్టులో చేతులు కట్టుకుని నిలబడాల్సిన పరిస్థితి. బటన్ నొక్కాలి కాబట్టి తెచ్చారు. ఒక విష వలయంలా అంతా మార్చేశారు. ఆ పరిస్థితుల్ని వివరించేందుకే 7 శ్వేతపత్రాలను విడుదల చేశాం" అని తెలిపారు.

# పదుల సంఖ్యలో సినీ నటుడు పోసాని కృష్ణమురళిపై కేసులు

అమరావతి, నవంబర్ 15 ఆంధ్ర ప్రగతి:

వైసీపీ నాయకులు, సినీ నటుడు పోసాని కృష్ణ మురళిపై వరుసగా కేసులు నమోదు అవుతున్నాయి. తాజాగా పాడేరు పోలీస్‌స్టేషన్‌లో పోసానిపై కేసు నమోదు అయ్యింది. ఇప్పటికే పోసానిపై ఏపీ వ్యాప్తంగా పదుల సంఖ్యలో కేసులు నమోదు కావడంతో ఉచ్చు బిగుస్తోంది. పోసానిని అరెస్ట్ చేయాలంటూ పలు డిమాండ్లు వినిపిస్తున్నాయి. గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి ప్రతిపక్ష పార్టీ అయి టీడీపీ, జనసేన నేతలపై ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు, వ్యక్తిగత దూషణలు చేశారని.. అతడిని అరెస్ట్ చేయాలని కేసులు నమోదు అవుతున్నాయి. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుపై సోషల్ మీడియాలో పోసాని అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో ఆయనపై ఫిర్యాదు వెల్లువెత్తుతున్నాయి. ఒక్కరోజే పోసానిపై రాష్ట్ర వ్యాప్తంగా 22 కేసులు నమోదు అయ్యాయి. టీడీపీ, జనసేన నేతలు పోసాని వివిధ పోలీస్‌స్టేషన్లలో ఫిర్యాదు చేశారు. వీటిలో ఐదుచోట్ల పోలీసులు కేసులు నమోదు చేశారు. అనంతపురంలో పోసాని దిష్టి బొమ్మను తెలుగు యువత, ఎస్సీ సెల్ నాయకులు దహనం చేశారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను అసభ్యకరంగా దూషించారంటూ నమోదైన కేసులో విచారణకు హాజరు కావాలని పోసానికి రెండు, మూడు రోజుల్లో నోటీసులు జారీ చేస్తామని విజయవాడ భవానీపురం పోలీసులు తెలిపారు. అలాగే శ్రీకాకుళం పాతపట్నం పోలీస్‌స్టేషన్‌లో పోసానిపై శ్రీకాకుళం పార్లమెంటరీ టీడీపీ అధ్యక్షుడు కలమట వెంకటరమణ ఫిర్యాదు చేశారు. అలాగే తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీఆర్ నాయుడుపై అసభ్య పదజాలంతో వ్యాఖ్యలు చేసినందు గాను పోసానిపై చర్యలు తీసుకోవాలని స్థానిక టీడీపీ నేతలు టెక్కలి పోలీస్‌స్టేషన్‌లో సీఐ ఎ.విజయ్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. అటు విజనగరంలోనూ పోసానిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యారు చేశారు టీడీపీ నేతలు. కూటమి నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వారి మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడిన పోసానిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని టీడీపీ విజయనగరం ప్రధాన కార్యదర్శి ఐవీపీ రాజు ఆధ్వర్యంలో టీడీపీ నేతలు ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, హోం మంత్రి వంగలపూడి అనిత, ఐటీ మంత్రి నారా లోకేశ్, టీటీడీ చైర్మన్‌పై పోసాని కృష్ణ మురళి అసత్య ఆరోపణలు, పరుస పదజాలంతో మాట్లాడారని, రెచ్చగొట్టే వ్యాఖ్యలను చేసి వారి గౌరవానికి భంగం కలిగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రాజాం పోలీస్‌స్టేషన్‌లోనూ పోసానిపై కూటమి నేతలు ఫిర్యాదు చేశారు. హిందువుల మనోభావాలు దెబ్బతినేలా పోసాని అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు.



# అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవడమే లక్ష్యం

అమరావతి, నవంబర్ 15 ఆంధ్ర ప్రగతి:

అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరం తీర్చిదిద్దడంతో పాటు వివిధ రంగాల్లో అధునాతన సాంకేతికత, పరిశోధనల ఫలాలను ఏపీ ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు దేశంలోనే పేరెన్నిగన్న రీసెర్చి ఇనిస్టిట్యూట్ అయిన ఐఐటీ మద్రాస్ తో కూటమి ప్రభుత్వం పలు కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది.

పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం, అత్యాధునిక పరిశోధనలు నిర్వహించడం, సమాజానికి ప్రయోజనం చేకూర్చే సామాజిక సంబంధిత కార్యకలాపాల్లో ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేయాలని ఐఐటీ మద్రాస్ నిర్ణయించింది.

ఐఐటీ-ఎం ప్రతినిధులతో ఈరోజు ఉదయం ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో జరిగిన చర్చలు ఫలవంతమయ్యాయి. సాయంత్రం ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఐఐటీ మద్రాస్, ఏపీ ప్రభుత్వ ప్రతినిధుల నడుమ కీలక ఒప్పందాలు జరిగాయి.

ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగూరు నారాయణ, మండిపల్లి రాంప్రసాదర్ రెడ్డి, బీసీ జనార్ధన్ రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న, ఉన్నతాధికారులు కృతికా శుక్లా, విజయరామరాజు, యువరాజ్, కన్నబాబు, ఐఐటీ మద్రాస్ డైరక్టర్ ప్రొఫెసర్ విజినాథన్ కామకోటి, డీన్ ఆఫ్ ప్లానింగ్ రామానుజం సారథి, ఎంజే శంకర్ రామన్ (సీఈవో, ఐఐటీ-ఎం ప్రవర్తక్ టెక్నాలజీస్ ఫౌండేషన్), ప్రొఫెసర్ మహేష్ పంచాగ్నుల (మాజీ డీన్, ఐఐటీ-ఎం కార్పొరేట్ రిలేషన్స్), ప్రొఫెసర్ రవీంద్రన్ (హెడ్, సెంటర్ ఫర్ రెస్పాన్సిబిల్ ఎఐ), రాజేష్ (ఐఐటీ-ఎం అల్యూమినస్), చెన్నై సీఎంవో అధికారి రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

1. ఐఐటీఎం-ఏపీ సీఆర్డీయే ఒప్పందం
అమరావతిలో అంతర్జాతీయ డీప్ టెక్ పరిశోధన, డిజైన్, ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్ పార్క్ ఏర్పాటులో సాంకేతిక సలహాల కోసం ఈ ఒప్పందం కుదిరింది. అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ఫిజికల్, వర్చువల్ పద్ధతుల్లో ఐఐటీఎం సంస్థ ఏపీ ప్రభుత్వంతో కలసి పనిచేస్తుంది.

2. ఐఐటీఎం – ఏపీ మారిటైమ్ బోర్డు ఒప్పందం
సముద్ర పరిశోధన, కమ్యూనికేషన్, కోస్టల్ ఎనర్జీ హార్వెస్టింగ్ టెక్నాలజీల కోసం ఐఐటీఎం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నడుమ ఒప్పందం కుదిరింది. వివిధ ప్రాజెక్టులకు సంబంధించి పరిశోధనతో పాటు కన్సల్టెన్సీ, విద్య, శిక్షణ ప్రయోజనాలను సాధించడమే ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం.

3. ఐఐటీఎం – ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ ఒప్పందం
స్వయం ప్లస్, ఐఐటీఎం ప్రవర్తక్ డిజిటల్ స్కిల్ అకాడమీ వంటి ప్లాట్ ఫాంల ద్వారా స్కేల్ స్కిల్లింగ్ కార్యక్రమాల్లో నాణ్యత పెంచేలా ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది.

4). ఐఐటీఎం – ఏపీ విద్యాశాఖ ఒప్పందం
పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అధునాతన సాంకేతిక శిక్షణ ఇచ్చేలా ఇరుపార్టీల నడుమ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం ఐఐటీఎం ప్రవర్తక్ విద్యాశక్తి ద్వారా ఏపీలో ప్రాథమిక, ఉన్నత పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఐఐటీఎం సాంకేతిక శిక్షణ ఇస్తుంది. ఇందుకు అవసరమైన మార్గదర్శక కార్యక్రమాలను ప్రారంభిస్తుంది.

5). ఐఐటీఎం – ఇన్వెస్టిమెంట్ %డ% ఇన్ఫ్రాస్ట్రక్చర్ శాఖ ఒప్పందం
విమానాశ్రయాలను లాజిస్టిక్స్ / మెయింటెనెన్స్ హబ్‌లుగా మార్చే లక్ష్యంతో ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. ముఖ్యంగా కుప్పం, పుట్టపర్తి విమానాశ్రయాలపై దృష్టిసారించడం, ఆయా ప్రాంతాల్లో వ్యాపార అవకాశాలను గుర్తించి అభివృద్ధి చేయడం ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం.

6. ఐఐటీఎం – ఐటీ శాఖ ఒప్పందం
అంతర్జాతీయంగా అందుబాటులో ఉన్న అధునాతన సాంకేతికతను ఉపయోగించి విశాఖ మహానగరాన్ని ఇంటర్నెట్ గేట్‌వేగా అభివృద్ధి చేయడం... తద్వారా రాష్ట్రంలో అంతర్జాతీయ డేటా కనెక్టివిటీని మెరుగుపరచడం ఈ ఒప్పందం ఉద్దేశం.

7. ఐఐటీఎం – ఆర్టీజీఎస్ శాఖ ఒప్పందం
ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డేటా సైన్స్ రంగాల్లో సాఫ్ట్ వేర్ మౌలిక సదుపాయాలను మెరుగుపర్చడానికి ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఇందుకోసం ఐఐటీఎం ప్రవర్తక్ తో ఏపీ ఆర్టీజీఎస్ కలసి పనిచేస్తుంది.

8. ఐఐటీఎం – క్రీడల శాఖ ఒప్పందం
అమరావతి రాజధానిలో అంతర్జాతీయ స్థాయి సదుపాయాలతో స్మార్ట్ టెక్ ఎనేబుల్డ్ స్పోర్ట్స్ సిటీ ఏర్పాటుకు ఐఐటీఎం ద్వారా సాంకేతిక సలహాలు పొందేందుకు ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు.

# క్రిమినల్స్ రాజ్యాంగాన్ని పాటించరు

(మొదటి పేజి తరువాయి)

నేరస్థులు అధికారంలోకి వస్తే ఏం జరుగుతుందో మొన్నటి వరకు చూశామని పేర్కొన్నారు. క్రిమినల్స్ మైంట్‌సెట్‌తో ఉన్న వ్యక్తులు అధికారంలోకి వస్తే రాజ్యాంగానికి, రాజ్యాంగ విధానాలకు, వ్యవస్థలకు గౌరవం ఇవ్వరని విమర్శించారు. సుప్రీం కోర్టు జడ్జిలను వదలలేదు, పార్టీ కార్యకర్తలను వదలలేదని వివరించారు. సొంతపార్టీ ఎంపీని కూడా దారుణంగా హింసించిన చరిత్ర గత పాలకులదని అన్నారు. వైసీపీ పాలకులు రఘురామరాజును మానసికంగా, శారీరకంగా హింసించారని ఆరోపించారు. సొంత ఎంపీపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం దారుణమైన విషయమని అన్నారు. వైసీపీ అరాచకపాలనపై వ్యతిరేకంగా ఉన్న ఓట్లు చీలనివ్వకూడదని నిర్ణయించుకున్నానని పేర్కొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలను మభ్యపెట్టిన కూటమి ప్రభుత్వం

## ఇచ్చిన హామీలు తప్పకుండా అమలు చేయాల్సిందే

## సోషల్ మీడియాలో ఖచ్చితంగా నిలదీస్తారు : మాజీ మంత్రి రోజా

అమరావతి, గుడివాడ మెయిల్, నవంబర్ 15:

ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు సూపర్ సిక్స్ పేరుతో అధికారంలోకి వచ్చి తీరా బడ్జెట్‌లో నిధులు కేటాయించక ప్రజలను మోసం చేస్తున్నారని మాజీ మంత్రి ఆర్‌కె రోజా ఆరోపించారు. ఇచ్చిన హామీలపై పార్టీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా యాక్టివిస్టులు నిన్ను నిలదీస్తూ ఖచ్చితంగా పోస్టులు పెడతారని ట్విట్టర్‌లో పేర్కొన్నారు. రాష్ట్రంలోని యువత, మహిళలను, రైతులను మోసం చేశారని ఆరోపించారు. ఆడబిడ్డ నిధి పథకం కింద 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500ల చొప్పున ఏడాదికి రూ.18వేలు ఇస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ పథకానికి రాష్ట్రంలో 2.07 కోట్ల మంది మహిళలకు రూ.37,313 కోట్లు కేటాయించాల్సి ఉండగా బడ్జెట్‌లో ఎంత కేటాయించారని ప్రశ్నించారు. దీపం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లకు 1,54,47,061 కనెక్షన్లకు రూ.4,115 కోట్లు ఖర్చు అవుతుందని, వాటికి అరకొరా నిధులు కేటాయించారని ఆమె విమర్శించారు. తల్లికి వందనం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ ఏడాదికి రూ.15వేలు ఇస్తామని, అన్నదాతకు ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తానని బడ్జెట్‌లో తక్కువ కేటాయింపులు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి ఇప్పటి వరకు అతీగతీలేదని అన్నారు. యువగళం కింద రాష్ట్రంలో 20 లక్షల మంది యువతకు ఉపాధి, నిరుద్యోగులకు రూ.3వేలు ఇవ్వడానికి రూ.7,200 కోట్లు అవసరం ఉండగా బడ్జెట్‌లో ఎన్ని నిధులు కేటాయించారని ప్రశ్నించారు. వైసీపీ సభ్యులు ప్రశ్నిస్తే కేసులు పెడుతామని, అరెస్టులు చేస్తామని బెదిరింపులు చేస్తున్నారని మండిపడ్డారు.

# రహదారుల అభివృద్ధికి రూ. 810 కోట్లు కేటాయించాం

అమరావతి, నవంబర్ 15 ఆంధ్ర ప్రగతి:



వైసీపీ సర్పంచులు ఉన్న చోట నిధులు ఇవ్వకపోవడంతో రూ. 1450 కోట్లు గ్రామాలకు అందించినట్లు మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. ఏపీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ప్రశ్నోత్తరాల సమయంలో పయ్యావుల కేశవ్ సమాధానం ఇచ్చారు. జగన్ ప్రభుత్వం చివరకు చిన్న పిల్లల చిక్కీల్లోనూ రూ.175 కోట్లు బకాయిలు పెట్టిందని అన్నారు. రహదారులకు రూ.810 కోట్లు కూటమి ప్రభుత్వంలో కేటాయించినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఒకటో తేదీన ఉద్యోగులకు జీతం ఇవ్వడం మర్చిపోయిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో ఉద్యోగులకు మేలు చేశామని ఉద్ఘాటించారు. అమరావతికి ఇచ్చిన రూ. 15వేల కోట్లు అప్పుగా తెచ్చామో, గ్రాంటా అనేది కేంద్ర ప్రభుత్వం చెబుతుందని అన్నారు. జగన్ ప్రభుత్వంలో ఢిల్లీకి వెళ్లారంటే వారి వ్యక్తిగత కేసుల కోసమేనని ఆరోపించారు. రైల్వేజోన్‌కు త్వరలోనే భూమి పూజ చేయిస్తామని తెలిపారు. రూ. 55 వేల కోట్ల జాతీయ రహదారిని రెండున్నరేళ్లలో పూర్తిచేయాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం డివెల్యూషన్‌లో రూ. 5700 కోట్లు అధనంగా ఈసారి వచ్చిందని గుర్తుచేశారు. సీఎం చంద్రబాబు, మంత్రుల ప్రతి ఢిల్లీ పర్యటన ఏదో ఒక లబ్ధిని రాష్ట్రానికి కలుగ జేస్తోందని తెలిపారు. కేన్సర్‌పై అవగాహనతోపాటు స్కీనింగ్‌కు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. దళిత విద్యార్థులకు నీట్ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని మంత్రి పయ్యావుల కేశవ్ హామీ ఇచ్చారు."బడ్జెట్ పెట్టలేదు పెట్టలేదని పదేపదే వైసీపీ నేతలు అన్నారు. అసలు బడ్జెట్ పెట్టడానికి వీలు లేని విధంగా ఆర్థిక పరిస్థితిని మీరు దిగజార్చారు. జగన్ ప్రభుత్వ హయాంలో పాలసీలు రాష్ట్ర అభివృద్ధికి ప్రతికూలంగా పనిచేశాయి. అభివృద్ధి కోసం అప్పులు చేయాలి తప్ప సంక్షమం కోసం అప్పులు చేయడం సరికాదు. చంద్రబాబు నాయుడు అధికారంలో దిగిపోయిన రోజు అప్పులు రూ. 3 లక్షల 75 వేల కోట్లు. జగన్ ప్రభుత్వం దిగిపోయినప్పుడు ఉన్న అప్పులు రూ. 9లక్షల 70 వేల కోట్లు అంటే దాదాపు రూ.10 లక్షల కోట్లు. అప్పులు వివిధ పద్దుల కింద ఉంటాయి ఒకే చోట ఉండవు. తెచ్చిన ప్రతి రూపాయిలో 60శాతం మూలధన వ్యయంగా టీడీపీ హయాంలో పెట్టాం. జగన్ తెచ్చిన అప్పుల్లో 22 శాతం మూలధన వ్యయానికి ఖర్చు చేశారు. లెక్కల్లోకి వెళ్తే అది 15శాతమే ఉంది. రూ. 1600 కోట్లతో పట్టిసీమ కడితే అయిదేళ్లలో రూ. 44 వేలకోట్లు అది రైతాంగానికి తెచ్చిపెట్టింది. వైసీపీ ప్రభుత్వానికి వ్యక్తిగత సంపదను పెంచడం మాత్రమే తెలుసు. రాష్ట్ర సంపదను పెంచడం వారి ఉద్దేశం కాదు" అని మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు.

# ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు నారాయణ గ్రూప్ సహకారం


అమరావతి, నవంబర్ 15 ఆంధ్ర ప్రగతి:

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉత్తీర్ణత శాతం పెంపొందించేందుకు నారాయణ విద్యాసంస్థల నుంచి పూర్తి సహకారం అందిస్తామని మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ కూడా నారాయణ గ్రూప్ నుంచి అందిస్తామని అన్నారు. ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ కృతికా శుక్లా వినతి మేరకు మంత్రి నారాయణ ఈ నిర్ణయం తీసుకున్నారు. విజయవాడలోని మేరీస్ స్టెల్లా కాలేజీలోని ఆడిటోరియంలో ఇంటర్ బోర్డు గురువారం నిర్వహించిన వర్క్‌షాప్‌లో మంత్రి నారాయణ పాల్గొని అధ్యాపకులకు పలు సూచనలు చేశారు. ఇంటర్మీడియట్ బోర్డు డైరెక్టర్ కృతికా శుక్లాతో పాటు రీజినల్ జాయింట్ డైరెక్టర్లు, ఆర్ఐవోలు, జిల్లా ఒకేషనల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లు, ఐదు రీజినల్ సెంటర్లలోని కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు ఈ వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులను ఎలా చదివించాలి..? ర్యాంకుల సాధనకు ప్రణాళికలు ఎలా ఉండాలి..? పోటీ పరీక్షలను తట్టుకునేలా విద్యార్థుల్లో నైపుణ్యాలను ఎలా పెంపొందించాలనే అంశాలపై మంత్రి నారాయణ అధ్యాపకులకు సూచనలు చేశారు. గతేడాది ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యార్థులు సాధించిన మార్కులను అడిగి తెలుసుకున్న మంత్రి నారాయణ... మార్కులు తగ్గడానికి గల కారణాలేంటని ఆరా తీసారు. పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని...దానికి తగ్గట్లుగానే విద్యార్థులకు అవసరమైన విధంగా విద్యాబోధన చేయాలని సూచించారు. ఈ ఏడాది ఈఏపీసెట్ రాసే విద్యార్థులకు నారాయణ విద్యాసంస్థల నుంచి కోచింగ్ మెటీరియల్ అందిస్తానని చెప్పారు.

# 20 వ తేదీ నుండి ఇసుక నిల్వ డిపోలు ప్రారంభం.

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, నవంబర్ 15:
ఈనెల 20వ తేదీ నుండి మినరల్ డీలర్ లైసెన్సులు మంజూరు చేసిన వెండర్లచే ఇసుక నిల్వ డిపోలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజ కుమారి మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. శుక్రవారం అమరావతి సచివాలయం నుండి మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనా ఇసుక సరఫరాపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ జి. రాజాకుమారి, జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ లు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఇసుక రీచ్ లు లేనందున ఇసుక వినియోగదారుల సౌలభ్యం కోసం ఈనెల 20వ తేదీ నుండి మినరల్ డీలర్ లైసెన్సులు మంజూరు చేసిన వెండర్లచే ఇసుక నిల్వ డిపోలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్



మీనాకు వివరించారు. నంద్యాల, బనగానపల్లెలో టన్ను ఇసుక 884 రూపాయలు, నందికొట్కూరులో టన్ను ఇసుక 744 రూపాయలు, ఆళ్లగడ్డలో టన్ను ఇసుక 719 రూపాయల చొప్పున ప్రభుత్వం నిర్ధారించిన ధరకే వినియోగదారులకు ఇసుక సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ప్రిన్సిపల్ సెక్రటరీకి నివేదించారు. ఆత్మకూరు, డోన్ నియోజకవర్గాలలో కూడ ఇసుక నిల్వ డిపోల నిర్వహణకు టెండర్లు ఆహ్వానించామని ఈనెల 19 తర్వాత అర్హులైన వెండర్లను ఖరారు చేసి మినరల్ డీలర్ లైసెన్సులు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు.అంతకుముందు మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఇసుక రీచ్ లు ఎన్ని, పనిచేస్తున్నవి ఎన్ని, ఇంకను ప్రారంభించాల్సినవి ఎన్ని, రీచ్లలో అవసరమైన మేర ఇసుక అందుబాటులో ఉందా, ఇసుక సరఫరా కొరకు ఏజెన్సీల ఎంపిక, ప్రస్తుత ఇసుక రేట్లు, బల్క్ రిజిస్ట్రేషన్ మరియు సరఫరా, అంతర్రాష్ట్ర చెక్పోస్టులలో నిఘా తదితర అంశాలలో జిల్లాల వారీగా మైనింగ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కలెక్టర్లతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. టెండర్లు ఫైనలైజ్ చేయని చోట్ల వెంటనే టెండర్లను పిలిచి ఒక వారంలోగా ఏజెన్సీలను ఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ప్రజలకు ఇసుకను అందిస్తోంది. సరిహద్దు చెక్పోస్టల్లో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలన్నారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్లో భూగర్భ గనుల శాఖ ఏడి వేణుగోపాల్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# హరిహరాద్వైత పూర్ణత్వం కార్తీక పౌర్ణమి

ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ నవంబర్ 15:
శివకేశవుల అభేదత్వంతో అద్వైతాన్ని చాటేదే కార్తీక మాసమని, ఈ మాసంలో శివ తత్వ సంబంధమైన గాధలతో పాటు వైష్ణవ భక్తిని చాటుకునే మాసం కార్తీక మాసం అని, పౌర్ణమి నిండుదనానికి నిదర్శనమని, జీవితంలో పండు వెన్నెలలాగా, మానవత్వపు పరిమళాలు వెదజల్లాలని హిందూ ధర్మ భక్తి ఛానల్ ప్రవచకులు పోలేపల్లి రమాదేవి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆళ్ళగడ్డ పట్టణంలోని శ్రీ అమృత లింగేశ్వర స్వామి దేవస్థానం నందు ఏర్పాటు చేసిన కార్తీక మాస ధార్మిక సప్తాహ కార్యక్రమంలో భాగంగా కార్తీక పౌర్ణమి విశిష్టతపై వారు ప్రసంగించారు. కార్తిక మాసంలో దామోదర



వ్రతం, తులసీ కళ్యాణం, ఏకాదశి మొదలైన కార్యక్రమాలు సమాజంలో సామరస్యంతో పాటు ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానము నుండి ఏర్పాటు చేసిన సహస్ర దీపోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. తదనంతరం భక్తులకు టిడిపి నాయకులు భూమా జగద్విఖ్యాత్ రెడ్డి, తులసీ మొక్కలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మల్లేశ్వర రెడ్డి, ఆలయ అర్చకులు వి. రాజేశ్ శర్మ, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ధర్మ ప్రచార మండలి సభ్యులు టి. వి. వీరాంజనేయ రావు, సోముల శ్రీనివాసులు రెడ్డి, నారాయణ, గ్యాస్ పుల్లయ్య, సంజీవ కుమార్, పుష్పాభాయ్ , కావ్యశ్రీ, శోభారాణి, రాణి, బైసాని ప్రసన్న, కొత్తూరు స్వాతి, రమాబాయ్, నాగరాజు, పలుకూరు లక్ష్మీదేవితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# హలో విద్యార్థి చలో విజయవాడ

**-నవంబర్ 18 విజయవాడలో జరిగే ధర్నా జయప్రదం చేయండి.**
**-పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ల విడుదల చేయాలి. -ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా నవంబర్ 15:
ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం నవంబర్ 18 వ తేదీ విజయవాడలో జరిగే మహా ధర్నా కార్యక్రమం విజయవంతం కోసం రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, ఇంజనీరింగ్, బీఫార్మసీ,సి ఫార్మసీ వంటి ఉన్నతమైన విద్యలో మూడు విడుదల వరకు వసతి దీవెన విద్యా దీవెన 3480 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయి వాటి సాధన కోసం విద్యార్థుల పక్షాన గళం వినిపించడం కోసం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా విజయవాడ లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహా ధర్నా కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షలో నిర్వహించుటకు కోసం సర్క్యులర్ జారీ చేయడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష ఫీజులు కట్టడం కోసం కళాశాల దగ్గరికి వెళ్తే గతంలో మూడు విడతలు వసతి దీవెన విద్యాదీవన పెండింగ్లో ఉన్నాయి మొత్తం బకాయిలు చెల్లిస్తేనే పరీక్ష ఫీజు కట్టించుకుంటా మిమ్మల్ని పరీక్ష కు అనుమతిస్తామని చెబుతూ విద్యార్థులు మానసికంగా నైతికంగా ఒత్తిడి గురి చేస్తున్నారు కానీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండోసారి అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తుంది స్కాలర్షిప్ రియంబర్స్మెంట్



కోసం అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడడం లేదు అదేవిధంగా ఎన్నికల సందర్భంగా యువగలం పాదయాత్రలో నారా లోకేష్ నేను అధికారంలోకి వస్తే పేద మధ్య తరగతి విద్యార్థులు చదువుకునేటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం పథకం పునప్రారం ఇస్తానని చెప్పి అధికారంలోకొచ్చి 150 రోజులు గడుస్తున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీ గురించి మాట్లాడడం లేదు అదేవిధంగా పేద మద్ద తరగతి విద్యార్థులు సంక్షేమానికి దూరంగా ఉంటూ సంక్షేమ హాస్టల్స్ లో విద్యను అభ్యసిస్తున్నారు ఇప్పటికే చాలా సంక్షేమ హాస్టల్స్ వర్షాలు వచ్చిన సందర్భంగా వర్షం నీరు తో కారణం గోడలు కూలడం కనీసం ఉండడానికి వసతి లేక సంక్షేమ హాస్టల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు శిథిల వ్యవస్థలో చేరుకున్న సంక్షేమ హాస్టల్ ను పునర్మానం చేయాలి అదే విధంగా ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుకూలంగా సంక్షేమ హాస్టల్స్ లో నెలకు 3000 రూపాయలు మెస్ బిల్లులు పెంచాలి దానితోపాటు ఎన్నికల్లో హామీలో భాగంగా జీవో నెంబర్ 77 రద్దు చేయాలి పీజీ విద్యార్థులు చదువుకునే అవకాశం కల్పించాలి.ఈ విద్యా సంవత్సరం తల్లికి వందనం అర్హులుగా ప్రకటించి విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపాలి,అదేవిధంగా యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలి,డిగ్రీలో నాలుగు సంవత్సరాల విధానం రద్దు చేసి మేజర్ మేనేజర్ విధానాన్ని రద్దు చేసి ఆన్లైన్ విధానం రద్దుచేసి ప్రభుత్వ విద్యను కాపాడాలని సందర్భంగా ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేయడం కోసం నవంబర్ 18 వ తేదీన విజయవాడలో మహా ధర్నాకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు హారిక మేఘన హారిక రజిని కావ్య వలి గౌతమ్ అరవింద్ జీవన్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు సంతాన లక్ష్మిపూజ..!

**-కార్తీక పౌర్ణమి సందర్భంగా సంతాన లక్ష్మి పూజ.**
**-1500 మందికి సామూహిక వడిబియ్యం కార్యక్రమం.**
**-ఆలయ ఈవో యం.రామక్రిష్ణ.**





ఆంధ్ర ప్రగతి పాణ్యం నవంబర్ 15:
ప్రముఖ శైవక్షేత్రం, లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవము, పాణ్యం మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు కార్తీకమాసము పౌర్ణమిని పురస్కరించుకుని సంతాన లక్ష్మిపూజ, సామూహిక వడిబియ్యం కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు పుల్లయ్య స్వామి, వీరయ్య స్వామి, నారాయణ శర్మ, సురేష్ శర్మ, ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి ఉదయం అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి అనంతరం కళ్యాణ మండపము నందు సంతానలక్ష్మి పూజ నిర్వహించారు. అనంతరం సంతానము లేని మహిళలకు సుమారు 1500 మందికి సామూహిక వడిబియ్యం కార్యక్రమం నిర్వహించారు. హాజరైన భక్తులందరికీ అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాణ్యం సీఐ, పోలీస్ సిబ్బంది, వాలంటీర్లు మరియు ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 18వ తారీకున సచివాలయాల అర్జీల కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 15:
సిపిఐ రాష్ట్ర సమితి. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి. పిలుపు మేరకు ఇల్లు లేని నిరుపేదలకు పట్టణాలలో రెండు సెంట్లు గ్రామాలలో మూడు సెంట్లు ఇంటి స్థలాలు ఇవ్వాలని పిలుపులో భాగంగా ఈరోజు నంద్యాల పట్టణంలోని సిపిఐ శాఖ కార్యదర్శులకు అర్జీలను ఇవ్వడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ తెలిపారు. అనంతరం మాట్లాడుతూ నంద్యాలలో ఇల్లు లేని నిరుపేదలు అనేకమంది



ఉన్నారు. కూలి నాలి చేసుకుంటూ అద్దె ఇళ్లలో నివాసం ఉంటూ ఒకవైపు నిత్యవసరకులు విపరీతంగా పెరగడం డీజిల్ పెట్రోల్ వంట గ్యాస్ ధరల తో ఇబ్బంది పడడం జరుగుతుంది. ఇప్పుడు వచ్చిన రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలలో నివాసాలకు అనుగుణంగా ఉండే స్థలాలను ఇచ్చి పక్కా ఇళ్లకు ఐదు లక్షల వరకు హౌసింగ్ లోన్లు ఇవ్వాలని అన్నారు ఎందుకంటే బిల్డింగ్ కు సంబంధించిన ముడి సరుకులు అన్నీ కూడా పెరగడం జరిగింది. పేదలకు ఇంటి స్థలాలు పోరాడి ఇప్పించేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ముందుంటుందని అన్నారు సోమవారం 18 వ తారీకు తమ తమ వార్డులలో ఉన్న సచివాలయాల దగ్గరకు వ్యక్తిగత అర్జీలు తీసుకొని అందరూ రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాఖా కార్యదర్శులు భూమని శ్రీనివాసులు డప్పు ఖలీల్ కరిముల్లా సాల మద్దిలేటి మద్దయ్య నాగరాజు మా భాష. ఇస్మాయిల్ నాయక్ చాంద్బాషా వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబానికి అక్షరం ఎడిటర్ శీను ఆర్థిక సహాయం

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా నవంబర్ 15:
నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు అక్షరం ఎడిటర్ శ్రీను బృందం కలిసి కరివేన గ్రామంలో ఘోరమైన అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఆకుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అక్షరం ఎడిటర్ శీను అలాగే శ్రీనివాసులు, అన్నమ్మ దంపతులు



మరియు పెద్దవాళ్లు ఇటు పొలం పనులకు వెళ్ళగా ఇటు చిన్న పిల్లలు స్కూల్ కి వెళ్లారు. ఆ ఇంట్లో ఎవరూ లేని సమయంలో విద్యుత్ తీగల వలన మంటలు రగిలి గ్యాస్ సిలిండర్ పేలిపోవడం జరిగింది. సమాచారం తెలిసిన అగ్నిమాపక అధికారులు వెంటనే స్పందించి అగ్ని ప్రమాదాన్ని అదుపులో తీసుకుని మంటలను ఆర్పారు.ఈ అగ్ని ప్రమాదం ఎలా జరిగిందనీ మనుషుల ప్రభావమా లేదా ప్రకృతి వైపరిత్యమా అనే ఆరోపణలు వెలువడ్డాయి. అగ్ని ప్రమాదం తెలిసిన ఆ కుటుంబం ఒక్కసారిగా బాధలో కృంగిపోయారు. ప్రస్తుతం బాధిత కుటుంబం తిండి కూడు గూడు లేకుండా కట్టుబట్టలతో నడిరోడ్డున నిలబడిపోయారు.దీని వలన వారు ఆర్థికముగా మరియు అస్తిపరంగా భారీ నష్టము చెందారు. ఈ బాధిత కుటుంబం దీన మనస్సుతో సహాయం చేసే చేతుల కోసం ఎదురుచూస్తున్నారు. కులమతాల అతీతంగా రాజకీయాల అతీతంగా నష్టపోయిన బాధిత కుటుంబాలకు సహాయం చేయాలని అక్షరం ఎడిటర్ శీను కోరుతున్నారు.

# గిరిజనులు వ్యవసాయం వైపు మొగ్గు చూపాలి

## -జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ

ఆంధ్ర ప్రగతి మహానంది నవంబర్ 15:
గిరిజన రైతులు వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని, వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ పేర్కొన్నారు. శుక్రవారం మహానంది చెంచులక్ష్మి గూడెంలో జన్ జాతీయ గౌరవ దివాస్ సందర్భంగా గిరిజన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంటకు సంబంధించిన యాజమాన్య పద్ధతుల గురించి,



సాంకేతిక సలహాల గురించి, ఆర్ఓఎఫ్ఆర్ రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు అందిస్తామన్నారు. మంచి రకాలను సాగు చేసి అధిక దిగుబడులను పొందాలని తెలిపారు. అనంతరం మినుము - వి.బి. ఎన్ 8 రకం నాలుగు కేజీల మినీ కిట్ల విత్తనాల 25 ప్యాకెట్లలను ఆర్ ఓ ఎఫ్ ఆర్ రైతులకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర్ రెడ్డి, నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ మేనేజర్ మోహన్ రాజ్, మార్కెటింగ్ ఆఫీసర్ మహేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు వసుంధర, రాజేశ్వరి,గిరిజన రైతులు పాల్గొన్నారు.

# మా నాన్న చావుకు కారణమైన పొదుపు సీసీ, ఏపీఎం లపై చర్యలు తీసుకోవాలి. -కూతురు చైతన్య

ఆంధ్ర ప్రగతి డోన్ నవంబర్ 15:
నంద్యాల జిల్లా డోన్ మండలం కొత్తబూరుజు గ్రామంలో బుక్ కీపర్ గా పనిచేస్తున్న వెంకటరామిరెడ్డి పొదుపు సిసి ఏపీఎం లు తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన పదవికి రాజీనామా చేయాలని ఒత్తిడి చేయడంతో మృతి చెందడని ఈ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కూతురు చైతన్య,వైఎస్ఆర్సిపి నాయకులు మీడియా ద్వారా తెలిపారు. ఆయన మృతి చెందాడాన్న విషయం తెలుసుకున్న డోన్ మండల వైఎస్ఆర్సిపి నాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు.వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా కొత్తబురుజు బుక్ కీపర్ గా పొదుపు



మహిళలకు సేవలు అందిస్తున్న వెంకటరామిరెడ్డిని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇక్కడ ఉన్న సిసి ఈశ్వరమ్మ, ఏపీఎం మల్లికార్జున లు ఊరిలో దండోరా వేసి ఆయనకు తరచూ ఫోన్లు చేసి బుక్ కీపర్ పదవికి రాజీనామా చేయాలని ప్రతిరోజు ఒత్తిడీలు తేవడం వల్లనే ఆయన మృతి చెందాడని రాజకీయ ఒత్తిళ్లతో ఆయన చావుకు కారణమైన వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని వారిపై చర్యలు తీసుకొని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ప్రజల కోసం సేవ చేసే వారిపై రాజకీయపరమైన వర్ధిల్లు తీసుకురావడం సబాబు కాదని వారు తెలిపారు. మృతదేహానికి నివాళులర్పించిన నాయకులు ఎంపీపీ రేగాటి రాజశేఖర్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లంపల్లె రామచంద్రుడు,జడ్పిటిసి రాజ్ కుమార్,సహకార బ్యాంక్ చైర్మన్ తిరుమలేశ్వర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు చిన్నపూజల్ల రామచంద్రారెడ్డి,పెద్దపూజల్ల కమతం భాస్కర్ రెడ్డి, దొరపల్లె చిరంజీవి,ఇతర సిపి నాయకులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీ ఎస్పీవై రెడ్డి ఫ్యాక్టరీ యాజమాన్యానికి చేదు అనుభవం..!

-కోవెలకుంట్ల లో ఎస్పీవై రెడ్డి కూతురు సృజల ను అడ్డుకున్న బాధితులు.

-తీసుకున్న అప్పు తిరిగి చెల్లించాలని డిమాండ్. -కోవెలకుంట్ల పోలీసు స్టేషన్ ఎదుట ఉద్రిక్తత.

-పోలీసుల జోక్యంతో వెళ్లిపోయిన ఎస్పీవై రెడ్డి కూతురు సృజల.







ఆంధ్ర ప్రగతి కోవెలకుంట్ల నవంబర్ 15:
కోవెలకుంట్ల పట్టణం లో నంద్యాలకు చెందిన మాజీ ఎంపీ ఎస్పీవై రెడ్డి ఫ్యాక్టరీ యాజమాన్యానికి చేదు అనుభవం ఎదురయింది.కోవెలకుంట్ల కు వచ్చిన నంద్యాల నంది పైపుల యాజమాని ఐన నంద్యాల మాజీ ఎంపీ ఎస్పీవై రెడ్డి కూతురు సృజల వాహనాన్ని అప్పు చెల్లించాలని బాధితులు అడ్డుకున్నారు. కోవెలకుంట్ల పట్టణానికి చెందిన సుబ్రహ్మణ్యేశ్వర పాలిమర్స్ అధినేత జి సి ఆర్ సూర్యనారాయణ రెడ్డి , ఆయన కుమారుడు జి సి ఆర్ సుధీర్ రెడ్డి లకు ఎస్పీవై రెడ్డి ఫ్యాక్టరీ యజమాని సృజల రూ 10 కోట్లు కు పైగా బకాయి పడినట్లు సమాచారం ఈ బకాయి కి సంబంధించిన అప్పు తిరిగి చెల్లించాలని వారు డిమాండ్ చేస్తూ ఆమె వాహనాన్ని అడ్డుకున్నారు.
దీంతో సృజల వాహనం డ్రైవర్ దురుసుగా కారు నడిపి తన బైక్ ను ఢీకొట్టారని బాధితుడు జిసిఆర్ సుధీర్ రెడ్డి అంటున్నారు.అనంతరం ఈ వ్యవహారం కోవెలకుంట్ల పోలీస్ స్టేషన్ కు చేరింది. పోలీస్ స్టేషన్ వద్ద బాధితుడు వారి కుటుంబ సభ్యులు ఆమె వాహనాన్ని మరో సారి అడ్డుకున్నారు ... బకాయి పడ్డ అప్పు రూ 10 కోట్లు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు.
ఎస్పై మల్లికార్జున్ రెడ్డి , పోలీసులు జోక్యం చేసుకొని అతి కష్టం మీద ఎస్పీవై రెడ్డి కూతురు సృజల ను అక్కడి నుండి పంపించారు.బాధితులు ఐన పారిశ్రామికవేత్తలు జిసిఆర్ సూర్యనారాయణ రెడ్డి , జి సి ఆర్ సుధీర్ రెడ్డిలతో ఎస్పై మల్లికార్జున్ రెడ్డి పోలీస్ స్టేషన్ లో చర్చలు జరిపారు లా అండ్ ఆర్డర్ సమస్య రాకుండా చూడాలని వారిని కోరినట్టు సమాచారం.
నంద్యాల పట్టణం కి చెందిన మాజీ ఎంపీ ఎస్పీవై రెడ్డి నంది పైపుల ఫ్యాక్టరీ కి కోయిలకుంట్ల కు చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త ఐన జిసిఆర్ సూర్యనారాయణ రెడ్డి కి చెందిన సుబ్రహ్మణ్యేశ్వర పాలిమర్స్ కంపెనీ కి మద్య ఆర్థిక లావాదేవీలు ఉన్నాయి.మాజీ ఎంపీ ఎస్పీవై రెడ్డి కి చెందిన కంపెనీ కోవెలకుంట్ల కు చెందిన జిసిఆర్ సూర్యనారాయణ రెడ్డి కి చెందిన సుబ్రహ్మణ్యేశ్వర పాలిమర్స్ కంపెనీకి రూపు పది కోట్లు బకాయి పడింది, కానీ 2020 నుండి బకాయి చెల్లించకుండా ఎస్పీవై రెడ్డి ఫ్యాక్టరీ యాజమాన్యం మొండికేయడంతో బాధితుడు జిసిఆర్ సూర్యనారాయణ రెడ్డి ఆయన కుమారుడు జిసిఆర్ సుధీర్ రెడ్డి అనేకమార్లు కంపెనీని సంప్రదించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.పలు దఫాలుగా తమ అప్పు చెల్లించాలని కోరుతున్నప్పటికీ ఎస్పీవై రెడ్డి కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని బాధితుడు ఆరోపిస్తున్నాడు.ఈ కోవలోనే శుక్రవారం కోయిలకుంట్ల కు వచ్చిన ఎస్పీవై రెడ్డి కూతురు సృజల ను బాధితులు అడ్డుకున్నారు.అప్పు చెల్లించాలని అడిగితే తన కారుతో గుద్ధి హత్యాయత్నం చేయబోయారని బాధితుడు జిసిఆర్ సుధీర్ రెడ్డి ఆరోపిస్తున్నారు.
పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే పోలీసులు కేసు నమోదు చేయలేదని బాధితుడు జి సి ఆర్ సుధీర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
కోయిలకుంట్ల పట్టణంలోని జిసిఆర్ సుబ్రహ్మణ్యేశ్వర పాలిమర్స్ ఫ్యాక్టరీ పై ఆధారపడి వేలాది మంది జీవిస్తున్నారని కంపెనీలకి రావాల్సిన బకాయి చెల్లించకపోవడంతో కంపెనీ పై ఆధారపడి జీవన%శీ% సాగిస్తున్న ఉద్యోగుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని జిసిఆర్ సుధీర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు ...
తమ కంపెనీకి రావాల్సిన బకాయిలు తిరిగి చెల్లించేలా అదికారులు ఎస్పీవై రెడ్డి యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని జిసిఆర్ సుధీర్ రెడ్డి కోరారు.

# పురుగుమందులను ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువ అమ్మ రాదు

ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 15:
నంద్యాల మండలం యందలి పురుగు మందుల దుకాణా దారులకు నంద్యాల జిల్లా వ్యవసాయ అధికారి నంద్యాల వారు శ్రీవై. వి.మురళీ కృష్ణ జిల్లా వ్యవసాయ అధికారి నంద్యాల వారి కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పురుగుమందుల దుకాణాదారులు లైసెన్సు మరియు స్టాక్ బోర్డు కనబడేలా ఉంచుకోవాలని, అదేవిధంగా స్టాక్ రిజిస్టర్,కంపెనీ, టెక్నికల్ మరియు బ్యాచ్ నెంబరుతో నిర్వహించాలని, అదేవిధంగా బిల్లులో అన్ని వివరాలు పొందుపరచి, రైతు సంతకంతో బిల్లు వేయాలని, అదేవిధంగా పిసి, మరియు జి-2 , జి-3 లు ఉంచుకోవాలని, అదేవిధంగా పెస్టిసైడ్ మరియు ఎరువులకు వేరువేరుగా బిల్లులు వేయాలని, ప్రతీ డిసెంబర్ చివరికి లావాదేవీల వివరాలు అదేవిధంగా ఎమ్మార్పీ రేట్స్ కి మించి అమ్మరాదని హెచ్చరించడం జరిగింది.డీలర్లు అందరూ పురుగుమందుల చట్టం-1968 కి అనుగుణంగా వ్యాపారం చేసుకోవాలని లేనియెడల చట్టరిత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం జరిగింది.అదేవిధంగా సహాయ వ్యవసాయ సంచాలకులు నంద్యాల వారు రాజశేఖర్ మాట్లాడుతూ డిస్ట్రిబ్యూషన్ పురుగుమందుల దుకాణదారులు మరియు కంపెనీల దగ్గర మాత్రమే రిటైల్ డీలర్లు వ్యాపారం చేసుకోవాలని ,అదేవిధంగా అనుమతి ఉన్న పురుగు మందులను మాత్రమే విక్రయించాలని చెప్పడం జరిగింది.సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకులు నంద్యాల వారు రాజ శేఖర్, వ్యవసాయ సంచాలకులు నందికొట్కూరు వారు విజయ్ శేఖర్ గారు మండల వ్యవసాయ అధికారులు ప్రసాద రావు, నిరంజన్, అబ్దుల్ షఫీ, కిషోర్ కుమార్ రెడ్డి నంద్యాల పురుగుమందుల డీలర్లు పాల్గొనడం జరిగింది.




# మత్స్య సహకార సంఘం గ్రామ అధ్యక్షుడిగా పాములేటి



ఆంధ్ర ప్రగతి మహానంది,నవంబర్ 15:
మహానంది మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన టీ .పాములేటిని మత్స్య సహకార సంఘం గ్రామ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. శుక్రవారం మత్స్య సహకార సంఘం 9 మంది సభ్యుల ఆధ్వర్యంలో నూతన గ్రామ అధ్యక్షుడిగా పాములేటి , ఉపాధ్యక్షుడిగా మద్ది ఈశ్వరుడు, కార్యదర్శిగా మద్ది వెంకటేశ్వర్లు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎంపికైన పాములేటిని టీడీపీ నాయకులు గంగవరపు మహేశ్వర్ రెడ్డి, శశికళ కొండారెడ్డి, రవి స్వామి, నాగేశ్వరరావు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్య సహకార సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నవ నందుల ప్రధక్షిణ పాదయాత్ర లో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 15:
కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని శుక్రవారం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ఆశీస్సులతో పుణ్య శ్రీ రాధా మనోహర దాస్ స్వామీజీ , శ్రీ కమలానంద భారతి స్వామీజీ ఆధ్వర్యంలో నవనందుల ప్రధక్షిణ పాదయాత్ర నంద్యాల పట్టణంలోని ప్రధమ నంధీశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం నవనందుల ప్రధక్షిణకు పాదయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొన్నారు .. అనంతరం ఫయాజ్ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రతి సంవత్సరం భక్తాదులు నంద్యాల చుట్టుపక్కల ఉన్న నవనందులను కాలినడకతో దర్శించుకోవడం చాలా శుభ పరిణామం అని ఆ భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఆ కుటుంబాలపై ఉండాలని ప్రార్థిస్తున్నాను అన్నారు . అనంతరం ప్రధమనంది దేవస్థానం నుండి నవనందుల ప్రధక్షిణకు పాదయాత్రగా బయలుదేరిన స్వాములు, భక్తులు, హిందూ సంస్థల ప్రతినిధులు తదితరులు.

# మహమ్మద్ బేగ్ మరియు టీచర్లపై చర్యలు తీసుకోవాలి. -బిటిఎఫ్




ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 15:
నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలం రేవనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేయుచున్న హిందీ ఉపాధ్యాయులు మరియు బహుజన టీచర్స్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు కె. సతీష్ కుమార్ పై ఆరోపణలు వచ్చాయని విచారించి నివేదిక ఇవ్వాలని నంద్యాల ఉపవిద్యా శాఖ అధికారి మహమ్మద్ బేగ్ కు కర్నూలు డీఈఓ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కానీ విచారణ అధికారి విచారణకు సంబంధం లేని కొందరు టీచర్లను సెయింట్ జోసెఫ్ హైస్కూల్ లో 27.12.2023న సాయంత్రం 05:30 గంటలకు సమావేశం ఏర్పాటు చేసుకొని, ఒక తప్పుడు నివేదిక తయారు చేసుకొని, క్రిమినల్ చర్యలకు పాల్పడి తప్పు చేయడం జరిగిందని తెలిపారు.కె. సతీష్ కుమార్ మాట్లాడుతూ తనను ప్రత్యక్షంగా ఎదుర్కోలేక, తప్పుడు మార్గాల్లో విచారణ నియమావళి ఉల్లంఘన పాల్పడి, తప్పుడు నివేదిక సమర్పించిన మహమ్మద్ బేగ్ పై అతనికి సహకరించిన ఉపాధ్యాయ సంఘాల నాయకుల పేరుతో కొనసాగుతున్న టీచర్లపై బహిరంగంగా వీడియో రికార్డింగ్ ఆధారంగా విచారణ చేపట్టి, న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ఇదివరకే ఆర్జేడీ కడప వారు విచారించి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారి చేయడం జరిగిందనీ తెలిపారు.అంతేకాకుండా వాస్తవాల ఆధారంగా మహమ్మద్ బెగ్ పై మరియు టీచర్లపై క్రిమినల్ కేసు నమోదుకై సిఫారసు చేయాలని, నేడు కర్నూల్ డిఈఓ శామ్యూల్ పాల్ కి వినతిపత్రం సమర్పించడం జరిగిందని తెలిపారు.

# జిల్లా రెవెన్యూ అధికారి ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా రెడ్ క్రాస్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 15:
నంద్యాల జిల్లాకు బదిలీపై నూతనంగా విచ్చేసిన జిల్లా రెవెన్యూ అధికారి డి రాము నాయక్ ని రెడ్ క్రాస్ బృందం కలిసి దుశలువ పూల బొకేతో శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యుడు ఉస్మాన్ భాష తదితరులు పాల్గొన్నారు.
నంద్యాల జిల్లాలో భవిష్యత్తులో రెడ్ క్రాస్ సొసైటీ చేపట్టబోయే కార్యక్రమాలకు డిఆర్ఓ ని సహకారం అందజేయాలని కోరగా సానుకూలంగా స్పందించారు.డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లాలో రెడ్ క్రాస్ పటిష్టత కోసం సహకరిస్తానని అలాగే జిల్లా జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో జూనియర్ రెడ్ క్రాస్ యూత్ రెడ్ క్రాస్ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతానని తెలియజేశారు.



# జిఎం ఫర్నిచర్స్ షాపును ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్ , తులసి రెడ్డి



ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 15:
నంద్యాల పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ దగ్గర పద్మావతి నగర్ రూట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జిఎం ఫర్నిచర్స్ షాపును టిడిపి రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ , మార్కెట్ డైరెక్టర్ తులసిరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల ప్రాంతం వ్యాపార రంగంలో అభివృద్ధి చెందుతుందని ఈ అభివృద్ధి చెందుతున్న వ్యాపారంగంలో గౌస్ నూతనంగా ఫర్నిచర్ షాప్ ను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని వారు అభివృద్ధి చెంది ఇలాంటి షాపులు మరిన్ని ఓపెన్ చేసి నంద్యాల ప్రజలకు నాణ్యతతో కూడిన ఫర్నిచర్ ను అందించాలని తెలియజేశారు.

# కళ్యాణ మండపం ను ప్రారంభించిన ఎన్ఎండి ఫయాజ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల నవంబర్ 15:నంద్యాల పట్టణంలోని19 వ వార్డు పోన్నాపురం కాలనీ నందు శ్రీ కోదండ రామాలయంలో స్వామివారికి కళ్యాణ మండపం ను కంభగౌని తిరుమల గౌడ్ నిర్మించడం జరిగింది. ఈ కళ్యాణ మండపం ను కోదండ రామాలయం కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ పాల్గొని కళ్యాణ మండపాన్ని ప్రారంభించడం జరిగింది. అనంతరం కమిటీ సభ్యులు ఎన్ఎండి ఫయాజ్ ని కళ్యాణ మండపం దాత కంభగౌని తిరుమల గౌడ్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 19వ వార్డు పోన్నాపురం కాలనీ టిడిపి ఇన్చార్జ్ షేక్ మున్నా మిద్దె చిన్న ఉసేని మంజుల సుబ్బరాయుడు అడ్వకేట్ బాబురావు, రవి వెంకటసుబ్బయ్య , దస్తగిరి సాయిరాం , అశోక్ , నాగేశ్వరరావు ,చలపతి తదితరులు పాల్గొన్నారు.